అడల్ట్స్ ఓన్లీ కథ



# మనకోసమై కొన్ని క్షణాలు

కాలింగ్‌బెల్ చప్పుడుకు మెలుకువ వచ్చింది శాంతికి.

టైము చూసింది. పదకొండున్నర. సగం కన్నులతో వెళ్ళి తలుపు తీసింది. భుజం మీద వ్రేలాడుతున్న కోటు.. డ్రైవరు అందించిన సూటుకేసుతో నిశ్శబ్దంగా లోపలికొచ్చాడు శశాంక్.

''పిల్లలు పడుకున్నారా''

''ఊ...స్నానం చేసి రండి. భోజనం వడ్డిస్తాను'' ఆవలిస్తూ చెప్పింది.

''లేదు శాంతి. నేను తినేసి వచ్చాను. నువ్వు పడుకో'' చెప్పేసి బాత్రూంలోకెళ్ళాడు.

మనస్సంతా ఒక్కసారిగా నిస్సత్తువ నిండింది. ఒక్కదానికీ తినాలనిపించక ఆరోజు తనూ భోజనం చెయ్యలేదు. శాంతి కళ్ళలో నీళ్లు నిలిచాయి. టేబుల్ మీద వున్నవి సర్దే ఓపిక కూడా లేదనిపించింది.

వెళ్ళి పడుకుంది.

అర్ధగంట తరువాత, లైటార్పి వచ్చి...శాంతి పక్కనే పడుకున్నాడు శశాంక్.

''శాంతీ'' మీద చేయి వేసాడు.

అతని చేతిని విసిరికొట్టి అటువైపు తిరిగి పడుకుంది శాంతి.

ప్రొద్దున్నే లేచి వంట చేసుకుని పిల్లల్ని తయారుచేసి.. స్కూలు బస్ ఎక్కించి.. తనూ తయారయ్యేసరికి టైము తొమ్మిది.


చీర కుచ్చిళ్ళు సరిచేసుకుంటూ...తల పైపైన మరోసారి దువ్వుకుని బెడ్ వంక చూసింది.

సన్నగా గుర్రు పెడుతూ ఇంకా నిద్రపోతున్నాడు శశాంక్.

దగ్గరకెళ్ళి ఒకసారి కుదిపి ''టైము తొమ్మిదయ్యింది. నేను ఆఫీసు కెళ్తున్నాను'' చెప్పేసి చకచకా వెళ్ళిపోయింది.

బద్ధకంగా ఆవలిస్తూ లేచిన శశాంక్.. ఇంకో గంటలో తనూ తయారయ్యి వెళ్ళిపోయాడు.

ఆ రోజు ఆఫీసులో ఏ పని మీదా మనసు నిలవట్లేదు శాంతికి.



చాలా చిరాగ్గా అసహనంగా ఉంది.

ఎప్పట్లాగే లంచ్ టైములో ప్రక్క సెక్షన్ కవిత తన లంచ్ బాక్సుతో వచ్చింది శాంతి దగ్గరకు. ''హాయ్'' అంటూ తినటం మొదలుపెట్టిన అయిదు నిమిషాలకు చిన్నగా మాటలు మొదలయ్యాయి.

''ఏమిటీమధ్య.. శాంతి చాలా అశాంతిగా కనిపిస్తోంది'' నవ్వుతూ అడిగింది కవిత.

''ఏమీ లేదు'' తనూ నవ్వుతూ కొట్టేయబోయింది. కానీ నవ్వు రాలేదు. కళ్ళల్లో నీళ్లు మాత్రం సుడులు తిరిగాయి. వాటిని ఆపాలని రెప్పల్లారిస్తే... అవి గట్టు తెగి.. చెంపల మీదికి జారాయి.

''గుండె లోతుల నుంచి ఉబికి.. ఉబికే వచ్చి
కంటి కొసల దాకా పయనమయ్యి...
ఆగుదామని ఆగలేక జాలువారెను నీటి
ముత్యం..
గుండెలోని వేదనంతా తనలో
ఇముడ్చుకుని..'' ఆశువుగా చెబుతూ కర్ఛీఫ్ అందించింది కవిత.

కవిత పేరులోనే కాదు.. ప్రతి మాటలోనూ కవితే... శాంతికి, ఇంటర్లో క్లాస్‌మేట్... ఈమధ్యనే రెండు నెలల క్రితం కవితకిక్కడకు ట్రాన్స్‌ఫర్ అయ్యింది. అప్పట్నుంచీ... ఇద్దరు మరీ దగ్గరయ్యారు.

''మనస్సనే కంప్యూటర్ నుంచి అనవసరపు ఆలోచనలు, సమస్యలనే ఫైల్స్‌ని ఎప్పటికప్పుడు డిలీట్ చెయ్యకపోతే జీవితమనే సిస్టమ్ డల్ అయిపోతుంది. చెప్పాలనిపిస్తే చెప్పు... అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తాను. సలహా తోస్తే చెబుతాను. లేదు. విని ఓదార్పు నిస్తాను'' మళ్ళీ తనే చెప్పింది కవిత.

కొద్దిసేపు ఏమీ మాట్లాడకుండా అన్నం కెలుకుతూ కూర్చుండిపోయింది శాంతి.

''చెప్పడానికేమీ లేదు క్రొత్తగా.. ఎప్పుడూ ఉండే సమస్యలే. తనతో సరిగా మాట్లాడి కనీసం పదిరోజులయ్యుంటుంది. ఎప్పుడూ బిజీగా.. ఏదో టెన్షన్‌లో ఉంటాడు. ఏదో క్రొత్త ప్రాజెక్టు వచ్చిందంటాడు. వాళ్ళ బాస్‌తోటీ ఏవో ప్రాబ్లమ్స్ ఉన్నట్లున్నాయి. ఏదీ సరిగ్గా చెప్పడు. ఎప్పుడూ అర్ధరాత్రి దాటందే... ఇంటికి రావట్లేదు. ముందే వచ్చినా టింగు.. టింగు మంటూ ఆ సెల్‌ఫోను.. ఒళ్ళో ఆ లాప్‌టాప్.. చిన్నది కార్తీకని కూడా పుట్టినప్పటినుంచి ఎప్పుడూ అంతసేపు ఒళ్ళో కూర్చోబెట్టుకున్నట్టు గుర్తులేదు'' అక్కసుగా చెప్పింది.

ఓపికగా వింది కవిత.. కవితలో ఉన్న మంచి లక్షణం అది. ఎదుటివాళ్ళు చెప్పేది మధ్యలో ఆపకుండా.. వినే అంతసేపూ చేసే పనిని ఆపేసి చెప్పే వాళ్ళ ముఖంలోకే చూస్తూ ఓపిగ్గా వింటుంది.

''తనకి నా మీద ప్రేమ లేదననూ... కానీ తనని తాను నాతో షేర్ చేసుకోకపోవటం... తనకి సమస్యలున్నాయని.. నన్ను దూరంగా ఉంచడం, నాకు నువ్వు దగ్గర కాదు అని చెబుతున్నట్లుగా ఉంది. నేనది భరించలేకపోతున్నాను'' ఒక్క నిముషం ఆగింది. తరువాత నెమ్మదిగా తనకు తానే చెప్పుకుంటున్నట్లుగా అంది. ''అందుకే, ఇంతకు ముందులా తను చెయ్యి వేయగానే నాలో కలిగే ఫీలింగ్స్ ఏవీ ఇప్పుడు రావట్లేదు. తను దగ్గరకు తీసుకుంటే కూడా చిరాగ్గా వుంటుంది. కొత్త వాళ్ళు ముట్టుకున్నట్లు కంపరంగా వుంది. అసలు ఎలా చెప్పాలో అర్థం కావట్లేదు'' ఆగిపోయింది శాంతి.

అర్థం అయ్యిందన్నట్లు చిన్నగా నవ్వింది కవిత.

''నువ్వెప్పుడు మెన్ ఆర్ ఫ్రమ్ మార్స్.. ఉమెన్ ఆర్ ఫ్రమ్ వీనస్ పుస్తకం చదివినట్లు లేవు. సమస్య వచ్చినప్పుడు ఆడవాళ్ళు పంచుకోవడం ద్వారా దాని భారాన్ని తగ్గించుకుంటారు. అదే మగవాళ్ళు తమలో తామే ముడుచుకుపోయి తమది తామే భరించాలనుకుంటారు. నువ్వు తన సమస్యల ద్వారా తనకి దగ్గర కాలేవు. ఆ విషయం వదిలేసి.. మిగతా వాటి మీద మనస్సు పెట్టి.. సమస్యల్లో ఉన్న అతనికి ఇంకో సమస్యగా మారకు. ఇలాంటి సమయంలోనే నీ తోడు కావాలతనికి. ఇంకొంత ప్రేమ పెంచుకో. లాలించు.. ప్రేమించు.. నీకు నేనున్నాను అని చెప్పకనే చెప్పు. అలాగే కొంత రొమాన్స్ పెంచు లైఫ్‌లో.. ఓ ప్రేయసివికా..'' మృదువుగా చెప్పింది.

సెక్షనులోకి మిగతావాళ్ళు రావటం చూసి లేచి తన బ్యాగు సదురుకుని వెళ్తూ ''ఇప్పటికే జీవితంలో సగం యవ్వనం.. రోజులో సగభాగం గడిచిపోయాయి. నువ్వొకడుగు ముందుకెయ్యి.. అతను పది అడుగులు వేసి పరిగెత్తుకుంటూ వస్తాడు'' చిన్నగా కన్ను కొట్టి ''స్వానుభవం మీద చెబుతున్నాను ఆల్ ది బెస్ట్'' చెప్పేసి వెళ్ళిపోయింది.


కవిత వెళ్ళిన వైపే చాలాసేపు చూస్తుండిపోయింది శాంతి.


అప్పటిదాకా మీటింగ్ అటెండయ్యి.. లంచ్ కోసం కేంటీన్ వైపు నడుస్తున్న శశాంక్ సెల్.. మెసేజ్ వచ్చిందని చెబుతూ బీప్ మంది. నొక్కి చూశాడు. ''జస్ట్ రిమెంబర్ వన్ థింగ్.. అయ్ లవ్ యు'' అని వుంది.

అసలే ఆఫీసు టెన్షన్స్.. వాటికి శాంతి అలకలు తోడయ్యి అలిసిపోయిన శశాం

## సోయగాల పూనమ్

**తెలుగులో పూనమ్ బజ్వా త్వరలో బిజీ స్టార్ అవుతుందని చాలా మంది అనుకుంటున్నారు. 'మొదటి సినిమా' పేరుతో వచ్చిన మొదటి సినిమా పరాజయం పాలైనా కూడా నాగార్జున లాంటి టాప్ హీరో సరసన తనకి అవకాశం రావడం నిజంగా తను నమ్మలేని నిజం అంటుంది పూనమ్. ఆయనలాంటి స్టార్‌తో కలిసి నటిస్తున్నానుకునేప్పటికి కాస్త నెర్వస్ ఫీలయ్యాను. కానీ ఆయన ఎంకరేజ్‌మెంట్, డైరెక్టర్‌గారి సలహాలతో తను 'బాస్' సినిమాలో బాగా చేయగలిగానని అంటోంది పూనమ్.**






క్కి ఈ మెసేజ్.. చిరుగాలి ముఖాన్ని తడిమినట్లుగా అనిపించింది.

వెంటనే శాంతికి రింగ్ చేసాడు ''థాంక్యూ''

గుండె లోతుల్లోంచి వచ్చిన ఆ మాట వినగానే.. అతనికి తన అవసరం ఎంతవుందో అర్థమయ్యింది శాంతికి.

అందుకే 'లంచ్ కొస్తావా' అని అతనడగ్గానే.. 'నా లంచ్ అయిపోయిందనో, ఇప్పుడు మా బాస్ పర్మిషన్ అడగలేననో' అనలేకపోయింది.

''ఎక్కడికి'' అని మాత్రం అడిగింది.

లంచ్ టైము దాటటం వల్ల ఖాళీగా వుంది రెస్టారెంటు. శశాంక్ ఆకలిగా వున్నాడు. మాట్లాడకుండా తినేస్తున్నాడు.

మామూలుగా అయితే ''పర్మిషన్ పెట్టించి మరీ పిలిపించుకుని.. తలెత్తకుండా తినేస్తున్నావు.. ఇందుకేనా పిలిచావు'' అని కోట్లాటకు దిగేదేమో.. కానీ ఈరోజు అతనికి కంపెనీ ఇవ్వటం కోసం తెప్పించుకున్న కాఫీ సిప్ చేస్తూ... అతన్నే గమనిస్తూ కూర్చుంది. కొద్దిగా పెరిగిన క్రాఫ్‌ని... ఎగురుతున్న జుట్టులో అక్కడక్కడ కనిపిస్తున్న తెల్ల వెంట్రుకలని.. కళ్ళ క్రింద చేరిన నలుపుని అలిసిన అతని ముఖాన్ని, అన్నం కలుపుతున్న అతని చేతివేళ్ళని అన్నిటినీ క్రొత్తగా చూస్తూ కూర్చుంది.

లేచి వెళ్ళి చేతులు కడుక్కుని వచ్చి కూర్చున్నాడు. బిల్ వచ్చింది. పే చేసి లేచి నిల్చున్నాడు ''వెళ్దామా'' అంటూ..

తనూ లేచింది శాంతి.

''మళ్ళీ మీటింగ్ ఉంది... నిన్ను ఆఫీసు దగ్గర వదిలిపెట్టి వెళ్తాను'' చెప్పి... కారు వెనుక సీట్లో వెనక్కి చేరగిలబడి కళ్ళుమూసుకున్నాడు శశాంక్.

శాంతి ఆఫీసు ముందాగింది కారు. అతని చేతిలోంచి తన చేయి విడదీయబోయింది శాంతి.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచి చూసాడు. ''సారీ.. నిద్రపట్టేసింది''

కొద్దిగా గిల్టీగా చెప్పాడు.

''పర్వాలేదు'' అంటూ అతని చెంపల మీదుగా చేతులు జుట్టులోనికి పోనిచ్చి, ముఖాన్ని దగ్గరకు తీసుకుని నుదుటిపై చిన్నగా చుంబించింది. ''బాగా అలిసిపోతున్నావు. కొంత స్ట్రెయిన్ తగ్గించుకో..''

ఆప్యాయంగా చెప్పి దిగి వెళ్ళిపోయింది.

ప్రేమ పొందడంలోకన్నా అందించటంలోనే ఎక్కువ సంతృప్తి ఉందనిపించింది శాంతికి.

సాయంత్రం ఇంటికెళ్ళేసరికి, ఇల్లంతా చిందరవందరగా ఉంది. శనివారం కావటం వల్ల పిల్లలిద్దరూ తొందరగా వచ్చేసారు. ఒక్కక్షణం నీరసం వచ్చేసింది శాంతికి. కానీ వాళ్ళ మొహాల్లో తనని చూడగానే కనబడ్డ భయం చూసి.. జాలేసింది. ఈమధ్య వాళ్ళెప్పుడు మూడీ మమ్మీనే చూస్తున్నారు. నవ్వుతూ చేతులు చాచి పిలిచింది. పరిగెత్తుకుంటూ వచ్చి అల్లుకుపోయారిద్దరూ. చెరొక ముద్దిచ్చి చెప్పింది.

''అర్ధగంటలో మీరు ఇల్లు సరిగ్గా పెడితే.. మనం పార్కుకెళ్లొచ్చు''

సాయంత్రం ఆరున్నరకు శశాంక్ సెల్‌కి మళ్ళీ మెసేజ్ వచ్చింది. ''వి ఆర్ ఇన్ పార్క్... వి మిస్ యు ఎలాట్'' అంటూ. దానితోపాటు పిల్లలు.. శాంతి, ఆడుకుంటున్న ఫోటో కూడా డౌన్‌లోడ్ అయ్యింది.

''అయ్ మిస్ యూ టూ'' అంటూ రిప్లయ్ చెయ్యబోయి ఒక్క నిముషం ఆగాడు శశాంక్.

తనకి పంపించిన ఫోటోలో పార్క్ పేరు కనిపిస్తూ వుంది. ప్రక్కరోడ్డులోనే వుంది అది. తనకీ వీలైతే వస్తానని.. పిల్లల్ని ఇక్కడిదాకా తీసుకొచ్చింది.

''ఎక్స్‌క్యూజ్‌మి.. జస్ట్ ఎ మినిట్'' అంటూ బయటికొచ్చి డ్రైవరుని పిలిచి.. నాలుగు మాటల్లు మాట్లాడి.. రెండు నోట్లు చేతులో పెట్టి వచ్చాడు.

ఓ అర్ధగంట తరువాత అందరూ బ్రేక్ కోసం బయటికొచ్చినప్పుడు శశాంక్ ప్రక్కనున్న కొలీగ్‌తో ''యూ కేరీ ఆన్.. అయ్ విల్ బి బేక్ ఇన్ టైమ్'' చెప్పేసి బయలుదేరాడు.

శశాంక్ పార్కులో కెళ్ళేటప్పటికి దూరంగా శాంతి ఒక్కతీ.. చెట్టుక్రింద కూర్చుని కనిపించింది. కాళ్ళు రెండు మడిచి, వాటిపై మోచేతులాన్చి దాంట్లో ముఖాన్ని దాచుకుని..

ప్రక్కన చప్పుడైతే.. తలెత్తి చూసింది.. ఆమె కళ్ళల్లో ఆశ్చర్యంతో కూడిన సంతోషం.

శాంతి తనను చూడడం చూసి ''హాయ్'' అంటూ నవ్వాడు.

చేతిలోని పార్సిల్ విప్పి.. అందంగా డెకరేట్ చేసిన పెద్ద ఐస్‌క్రీం కప్పుని బయటకు తీసాడు.

శాంతికిష్టమైన బటర్ స్కాచ్.

''పిల్లలేరీ'' అడిగాడు.

కొద్దిగా దూరంలో వేరే పిల్లలతో ఆడుకుంటున్న వాళ్ళని చూపించింది.

వాళ్ళకోసం తెచ్చిన ఇంకో పార్సిల్ పక్కన పెట్టి.. తమ కప్పులోని ఐస్‌క్రీమ్‌ని చెరోస్పూన్‌తో కొద్ది కొద్దిగా తినడం మొదలుపెట్టారు.

మధ్యలో అతని ముఖం చూసి పగలబడి నవ్వింది. నవ్వుతూనే తన బ్యాగ్‌లోంచి పాకెట్ మిర్రర్ తీసి చూపించింది.

అతని మీసాలకి ఐస్‌క్రీం అంటి వుంది ''పిల్లిలా వున్నావు'' అంది.

అతనూ నవ్వుతూ ఖర్చీఫ్ కోసం జేబులు వెతకబోయాడు. శాంతి చటుక్కున తన కొంగుతో తుడిచేసింది. అతనలాగే చూస్తుండిపోయాడు.

కొద్దిగా సిగ్గుపడింది. ''ఏంటలా చూస్తున్నావు''

## శ్రీదేవి అభిమాని

**బాలతార నుంచి సినిమా తారగా ఎదిగిన శ్రీదేవి అంటే తనకి ఎంతో ఇష్టమంటుంది అంకిత. మరి అంకిత కూడా బాలతారే కదా! ఆమె చిన్నతనంలో చేసిన యాడ్ ఫిలింలో అయితే ఆమెకెంత పేరొచ్చిందో అప్పట్లో అందరికీ తెలుసు. 'ఐ లవ్ యూ రస్నా' అనే ఆమె డైలాగ్ చాలా పాపులర్ అయిందప్పట్లో. శ్రీదేవిలాగే తను కూడా డిఫరెంట్‌గా వుండే పాత్రల్ని పోషించి మెప్పించాలని అనుకుంటోందిట. అందుకనే పాత్రల ఎన్నికలో సెలక్టెడ్‌గా వుంటున్నానంటోంది అంకిత.**

''ఎన్ని రోజులయ్యింది..మనమధ్య ఈ మాత్రం సన్నిహిత్యం..కరిగిపోయి..'' అతని కళ్ళలో బాధా వీచిక.

''నా మీద ఇష్టం పోయిందనుకున్నాను'' చిన్నగా ఫిర్యాదు చేస్తున్నట్లుగా అంది శాంతి.

''నీ మీద ఇష్టం పోయిందంటే..నామీద నాకే ఇష్టంపోయినట్లు''

''అంత ఇష్టం వుంచుకుని చూపించకపోతే ఎలా?''

''చూపించలేక కాదు. ఇలాగే టైము కుదరక'' ఇబ్బందిగా నవ్వాడు శశాంక్.

అతని ముఖం ఆమె వైపు తిరిగి వుండడం వల్ల అతని శ్వాస వెచ్చగా తగులుతుంది ఆమె శరీరానికి. అతని జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి నిమురుతూ అంది ''ఈ మాత్రం కుదిరినా చాలు''

''ప్రయత్నిస్తాను'' సిన్సియర్‌గా చెప్పాడు శశాంక్.

''ప్రయత్నిద్దాము'' సరిచేసింది శాంతి.

పిల్లలు రావడం చూసి సరిగ్గా కూర్చున్నారిద్దరూ.

రాత్రి తొమ్మిదిన్నరకు అతను ఇంటికొచ్చేసరికి... తలుపు దగ్గరగా వేసి వుంది. లోపల బెడ్‌రూములో ఫాన్ క్రింద అప్పుడే స్నానం చేసి తడి ఆరని వంటికి చీర చుట్టుకుని ఫ్యాన్ క్రింద జుట్టు ఆరబెట్టుకుంటూ కనిపించింది శాంతి.

కురుల నీడలో వెన్నెల చాయలా వుంది. కొండలపై నుంచి జారుతున్న నీటి ప్రవాహంలా ఒక్కో సోయగాన్ని అలవోకగా కప్పుతూ పరుచుకునుంది ఆమె ఒంటిపై చీర. బ్రీఫ్‌కేస్ ప్రక్కన పెట్టి, ఆమె నడుము చుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు మెడ వంపులో.

ఒళ్ళంతా తీయని ప్రకంపన పాకింది శాంతికి.

''నేనూ స్నానం చేసి వస్తాను'' చెప్పేసి బాత్రూంలోకి వెళ్లాడు.


స్నానం చేసి తెల్లని లాల్చీ పైజమా వేసుకుని భుజంపై టవలుతో లోపలికొచ్చాడు శశాంక్.

బెడ్ మీద కూర్చుని ఎదురుగా టబ్బులో వేడి నీళ్ళలో రెండు పాదాలూ పెట్టుకుని కూర్చునుంది.

''నువ్వు దా'' నవ్వుతూ అడిగింది. ''కాసేపు రిలాక్స్ అవుదువుగానీ'' పైజమా కొద్దిగా పైకి జరిపి కాళ్ళు రెండు నీళ్ళల్లో ముంచి శాంతి ప్రక్కనే కూర్చున్నాడు.

ఇద్దరి పాదాలూ ఒకళ్ళవి ఒకళ్ళకి తగులుతూ గమ్మత్తుగా ఉంది. తన కాలి వేళ్ళతో అతని పాదం నొక్కుతూ..చిన్నగా మసాజ్ చేయడం..ప్రారంభించింది శాంతి. రిలాక్స్‌డ్‌గా మంచం మీద వెనక్కువాలి పడుకున్నాడు శశాంక్.

కొద్దిసేపు తర్వాత లేచి కూర్చుని ''ఇప్పుడు నేను'' అన్నాడు. మెత్తని ఆమె పాదాల్ని తన రెండు



## నటించాలా? వద్దా?

పెళ్లి చేసుకోగానే చాలామంది హీరోయిన్లు సినిమాలకి గుడ్‌బై చెప్పేసి ఆ తర్వాత కొన్నాళ్లకి మళ్లీ సినిమాల్లోకి వస్తుంటారు. ఇంకొంత మందయితే ఏకంగా పూర్తిగా నటనకు గుడ్‌బై చెప్పేస్తారు. హీరో సూర్యతో పెళ్లయ్యాక సినిమాల్లో కంటిన్యూ కావాలా వద్దా అనేది ఇంకా డిసైడ్ చేసుకోలేదట జ్యోతిక. ఈ విషయమై అప్పుడే దీన్ని ఓ ఇష్యూగా చర్చిస్తున్నారు చెన్నయ్ సినీ జనాలు. ప్రస్తుతం ఒప్పుకున్న సినిమాలు పూర్తయ్యాక ఏం చెయ్యాలనేది ఆలోచిస్తాను అంటోందిట జ్యోతిక.

పాదాల మధ్య వుంచి చిన్నగా...వెనక్కు ముందుకూ రుద్దుతున్నాడు...శశాంక్.

వెచ్చని ఆవిర్లు ఒళ్ళంతా పాకాయి శాంతికి.

ఆమె ముఖంలో మారిన భావాలను గమనించి, నెమ్మదిగా ఒక్కొక్క పాదాన్ని వేళ్ళతో స్పృశించడం మొదలుపెట్టాడు. అరికాళ్ళ దగ్గర కొచ్చేసరికి గిలిగింతలు కలిగి, కాళ్ళు మంచం మీదకు లాక్కుంది శాంతి. చీర కొంగుతో పాదాలు తుడుచుకుంటుంది శాంతి.

ఆమె పాదాలనే చూస్తున్నాడు శశాంక్ పచ్చని రంగులో పల్చటి పాదాలు లేత .చిగురాకుల్లా ఉన్నాయి. బంగారు పట్టీలు..మెట్టెలు ఆమె రంగులో కలిసిపోయి మెరిసీ మెరవకుండా మెరుస్తున్నాయి.

వంగి ఒక్కో పాదాన్ని చేతుల్లోకి తీసుకుని పెదవులకానించుకున్నాడు. శాంతి సిగ్గుపడి కాళ్ళు దగ్గరికి తీసుకోబోయింది. అతను వదల్లేదు. ఆమె పాదాలను గట్టిగా గుండెలకానించుకున్నాడు.

శాంతి వెనక్కు పడిపోయింది.

ఆమె అరికాల్లో నాలుకతో ''అయ్ లవ్ యూ'' అని వ్రాసి, ఏం వ్రాసానో చెప్పమన్నాడు. అర్థం కాలేదంది. మళ్ళీ వ్రాసాడు.

చక్కిలిగిలితో వళ్ళంతా కదిలిపోయింది.

రెండు అరచేతులు చాచి ''కాళ్ళొదిలెయ్యి..ఇక్కడ వ్రాయి చెప్తాను'' బ్రతిమలాడింది. అక్కడా వ్రాసాడు. చెప్పలేకపోయింది.

ఈసారి ఆమె పొట్టపై చీర తొలగించి అక్కడ వ్రాసాడు. ఒక్కసారిగా ఊపిరి బిగబట్టేంది. గుండెలు శిఖరాలై ఎగసాయి.

తల వెనక్కు వాల్చింది.

పైకి లేచి శంఖంలా సాగిన ఆమె కంఠంపై స్పృశించాడు నాలుకతో. తరువాత కొద్దిగా క్రిందకు జారి..గుండెల మధ్య వ్రాసాడు.

తట్టుకోలేకపోయింది శాంతి. అతని తలని అలానే గట్టిగా హృదయాని కదుముకుని తన్మయంగా చెప్పింది ''అయ్ లవ్ యూ'' అంటూ-

ఇద్దరూ ఒకరినొకరు అల్లుకుపోయారు. సయ్యాటల పాటలలో అలిసిపోయి ఒకరిలోఒకరు కరిగిపోయారిద్దరూ..

అలిసి సొలసిన శరీరాలతో సేద తీరుతున్నప్పుడూ... అతని చాతిపై తలపెట్టుకుని..గుండె చప్పుడు జోలపాటగా వింటూ కనులు మూసుకుంది శాంతి. చెమటకు తడిసిన ఆమె ముంగురులు సవరిస్తూ అడిగాడు.

''ఏమి ఆలోచిస్తున్నావు''

''అలసిన కనులు అరక్షణమైనా సేద తీరులే.. నీ గుండెల పైన..

నాకోసమై నీవున్నావన్న సత్యమే మేల్కొలిపెనులే.. నిస్పృహ మత్తు నుండి''

''ఈ ఆనందం ఇలాగే వుండాలంటే..మనిద్దరి మధ్య ప్రతిరోజూ మనం మాత్రమే గడిపే క్షణాలుండాలి'' సాలోచనగా చెప్పాడు శశాంక్.

''అంటే'' అర్థమయ్యి అవ్వనట్లు అడిగింది శాంతి.

''ఇలాగే..కలిసి భోజనం చెయ్యగలగడం..''

''ఇంకా'' కవ్వింపుగా అడిగింది.

''ఇంకా..కలిసి కాళ్ళు కడుక్కోవడం.. లేదూ..మనం ఇప్పుడు చేయబోయే పని..కలిసి స్నానం చెయ్యడం'' అంటూ ఆమెను అమాంతం ఎత్తుకుని బాత్రూంవైపు కదిలాడు శశాంక్.

☆